www.siridaily.com
RNI TG TEL/ 26/A0381
సిరి
People's Voice వార్తపత్రిక
ఆదివారం
21-06-2026
సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 165
MEDAK, SANGAREDDY, SIDDIPET
పేజీలు : 4

# కూరగాయల సాగుతో లాభాల బాట

- రాంరెడ్డిబావి నుంచి పట్టణాల బాట పట్టే తాజా కూరగాయలు
- వ్యవసాయంలో నవతరం అడుగులు
- కష్టానికి ప్రతిఫలంగా ఆశించిన దిగుబడి
- రాంరెడ్డిబావి కూరగాయలకు మార్కెట్‌లో ప్రత్యేక గుర్తింపు
- కాకర పంటతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న గుమ్మడి శ్రీకాంత్ రెడ్డి
- రాంరెడ్డిబావి కూరగాయలకు డిమాండ్

డ్రిప్ సాగు, నూతన విత్తనాలతో అధిక దిగుబడుల సాధన

4

కూరగాయలే జీవనాధారం



# నిబద్ధతకు నిదర్శనం..

- సామాన్య కార్యకర్త నుంచి సమర్ధ నాయకుడిగా..
- హత్నూర బీజేపీ మండల అధ్యక్షుడు నాగప్రభు విజయ ప్రస్థానం
- రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ముఖ్య శిక్షక్‌గా ప్రస్థానం ప్రారంభం
- తెలంగాణ ఉద్యమంలో ఏబీవీపీ ప్రతినిధిగా క్రియాశీలక పాత్ర
- 2012 నుండి బీజేపీలో చురుకైన ప్రయాణం
- బీజేవైఎం మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన వైనం
- రఘునందన్ రావు ఆశీస్సులతో రెండోసారి మండల బాధ్యతలు
- ఎంపీ చొరవతో పలు గ్రామాలకు లక్షల్లో నిధులు మంజూరు
- దుబ్బాక మరియు మునుగోడు ఉప ఎన్నికల్లో అద్భుత ప్రతిభ
- సామాన్య కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజాదరణ
- హత్నూర మండల వ్యాప్తంగా పార్టీ బలోపేతానికి నిరంతర కృషి

## ప్రజాదరణే ఆయన బలం

3

భారతీయ జనతా పార్టీలో కింది స్థాయి నుంచి అహర్నిశలు శ్రమిస్తూ, సామాన్య కార్యకర్త స్థాయి నుంచి మండల అధ్యక్షుడి స్థాయికి ఎదిగిన హత్నూర మండల బీజేపీ అధ్యక్షుడు నాగప్రభు రాజకీయ ప్రస్థానం యువతకు ఆదర్శంగా నిలుస్తోంది. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆరెస్సెస్) శాఖ ముఖ్య శిక్షక్‌గా తన సామాజిక జీవితాన్ని ప్రారంభించిన ఆయన, ఆ తర్వాత అఖిల భారత విద్యార్థి పరిషత్ లో జోనల్ ఇంచార్జిగా బాధ్యతలు నిర్వహించారు. 2009 నుండి 2012 వరకు సాగిన మలిదశ తెలంగాణ ఉద్యమంలో విద్యార్థి నాయకుడిగా ముందుండి పోరాడారు. ఉద్యమ అనంతరం 2012లో అధికారికంగా బీజేపీలో చేరి, 2014లో భారతీయ జనతా యువమోర్చా జిల్లా కార్యవర్గ సభ్యునిగా ఎన్నికై తన సేవలను విస్తృతం చేశారు.

హత్నూర, జూన్ 20 (సిరి న్యూస్):





# గడ్డపోతారంలో అక్రమ షెడ్ల కలకలం!

- అనుమతులు లేవు అక్రమ షెడ్లు ఆగవు!
- మున్సిపల్ నీడలో అక్రమ షెడ్ల జోరు
- ఫిర్యాదులు బుట్ట దాఖలు
- అధికారుల కళ్లెదుటే అక్రమాలు
- ఫిర్యాదు చేసిన నో రెస్పాన్స్
- మున్సిపాలిటీ-కి భారీ గండి

2



గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలో ఎలాంటి మున్సిపల్ అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా అక్రమ షెడ్లు విచ్చలవిడిగా వెలుతున్నాయి. గడ్డపోతారు మున్సిపల్ పరిధిలో అధికార , ప్రతిపక్షాలకు చెందిన కొందరు ముఖ్య నేతల పూర్తి అండదండలు ఉండడం వల్లే కబ్జాదారులు అక్రమార్కులు రెచ్చిపోతున్నారని ఆరోపణలు వెళ్ళువెతుతున్నాయి.

- జిన్నారం, సిరి న్యూస్

## కార్మికులకు మెరుగైన వైద్యం

# అందించడమే లక్ష్యం

- రామచంద్రాపురం ఈఎస్ఐ ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి వివేక్ వెంకటస్వామి
- రోగులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా

4

రామచంద్రాపురం, జూన్ 20, (సిరి న్యూస్): ఈఎస్ఐ ఆసుపత్రుల్లో కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని రామచంద్రాపురం ఈఎస్ఐ ఆసుపత్రిని శనివారం ఆకస్మికంగా సందర్శించిన ఆయన, రోగులకు అందుతున్న వైద్య సేవలు, ఆసుపత్రి సౌకర్యాలను పరిశీలించి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆసుపత్రిలోని వివిధ వార్డులను సందర్శించిన మంత్రి, చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి, ఆసుపత్రిలో అందుతున్న సేవలపై ఆరా తీశారు. రోగులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆసుపత్రి అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి పలు అంశాలపై చర్చించారు.





# గడ్డపోతారంలో అక్రమ షెడ్ల కలకలం!

- అనుమతులు లేవు అక్రమ షెడ్లు ఆగవు!
- మున్సిపల్ నీడలో అక్రమ షెడ్ల జోరు
- ఫిర్యాదులు బుట్ట దాఖలు
- అధికారుల కళ్లెదుటే అక్రమాలు
- ఫిర్యాదు చేసిన నో రెస్పాన్స్
- మున్సిపాలిటీకి భారీ గండి

**జిన్నారం జూన్ 20 సిరి న్యూస్ : గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలో ఎలాంటి మున్సిపల్ అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా అక్రమ షెడ్లు విచ్చలవిడిగా వెలుతున్నాయి.**

**▪ రాజకీయ హస్తం**

గడ్డపోతారు మున్సిపల్ పరిధిలో అధికార , ప్రతిపక్షాలకు చెందిన కొందరు ముఖ్య నేతల పూర్తి అండదండలు ఉండడం వల్లే కబ్జాదారులు అక్రమార్కులు రెచ్చిపోతున్నారని ఆరోపణలు వెల్లు వెతుతున్నాయి.

**▪ లీడర్లు చెబితే రూల్స్ బ్రేక్:**

వెనుక రాజకీయ నాయకుడు ఉన్నాడు మనల్ని ఎవరు ఏమి చేయలేరు అనే ధీమాతో మున్సిపల్ నిబంధనలను చట్టాలను బెకర ర్ చేస్తూ విచ్చలవిడిగా అక్రమ షెడ్లు లేపుతున్నారు.

**▪ అధికారుల చేతులు కట్టేసిన రాజకీయం**


క్షేత్రస్థాయి అధికారులు అక్రమాలను అడ్డుకుందామని వెళ్లిన, స్థానిక బడా నేతల నుండి ఫోన్ కాల్స్ వస్తుండటంతో వెనక్కి తగ్గాల్సి వస్తుందని అధికారుల చేతులు కట్టేసినట్లయిందని టాక్ నడుస్తోంది.

**▪ ఆదాయానికి భారీ గండి**

నిబంధనల ప్రకారం మున్సిపాలిటీలో ఏ నిర్మాణం చేపట్టిన బిల్డింగ్ పర్మిషన్ ఫీజు డెవలప్మెంట్ చార్జీల రూపంలో ప్రభుత్వానికి భారీగా ఆదాయం రావాలి. కానీ ఈ అక్రమ షెడ్ల వల్ల మున్సిపల్ ఖజానాకు రావలసిన లక్షలాది రూపాయల ఆదాయం గాల్లో కలిసిపోతుంది. కమర్షియల్ ఇండస్ట్రియల్ జోన్ లో కట్టాల్సిన షెడ్లను నివాస ప్రాంతాల్లో ఖాళీ స్థలాలు ఇస్తా రాజ్యాంగ నిర్మిస్తూ మున్సిపల్ మాస్టర్ ప్లాన్ కి పెద్ద గండి కొడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రాంగం పట్టించుకోని గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలో అక్రమంగా నిర్మించిన షెడ్లపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



## తూప్రాన్ గీతా స్కూల్ లో ఘనంగా యోగా వేడుకలు




**తూప్రాన్ జూన్ 20 సిరి న్యూస్** తూప్రాన్ గీతా స్కూల్ లో శనివారం యోగా వేడుకలు ఘనంగా నిర్వహించారు శారీరక ఆధ్యాత్మిక అభ్యాసాల సమూహమే యోగా అలాంటి యోగా విశిష్టతను తెలియజేస్తూ మూడు వందల మంది విద్యార్థులు పాఠశాల మైదానంలో వృక్షాసనం ఆకారంలో కూర్చుని ప్రదర్శించారు ప్రతిరోజు యోగా చేయడం ద్వారా మానసిక ఒత్తిడిని తగ్గించుకోవచ్చని ఆరోగ్యమైన జీవితాన్ని పొందొచ్చని యోగా చేయడం ద్వారా ఆరోగ్యపరమైన ఎన్నో లాభాలు ఉంటాయని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అరుణ యోగా విశిష్టతను విద్యార్థులకు వివరించారు

## వ్యవసాయ రంగానికి కేంద్రం చేయూత.

***బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాగి రాములు.***

రామాయంపేట, జూన్ 20 (సిరి న్యూస్) ప్రధానమంత్రి కిసాన్ సన్మాన్ నిధి (పీఎంకిసాన్) పథకం ద్వారా రైతులకు అందిస్తున్న పెట్టుబడి సాయం దేశ వ్యవసాయ రంగానికి ఎంతో బలాన్ని చేకూరుస్తోందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాగి రాములు తెలిపారు. శనివారం సాయంత్రం ఆయన మాట్లాడుతూ ఈ పథకం కింద 23వ విడత ఆర్థిక సహాయాన్ని 20 జూన్ 2026న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా దేశవ్యాప్తంగా అర్హులైన రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేయనున్నారన్నారు. రైతుల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎంకిసాన్ పథకం ద్వారా కోట్లాది మంది రైతులు లబ్ధి పొందుతున్నారనీ, ఈ ఆర్థిక సహాయం రైతుల వ్యవసాయ పెట్టుబడులకు తోడ్పడటంతో పాటు వారి ఆర్థిక స్థితిని మరింత బలోపేతం చేస్తోందన్నారు. ఈ సందర్భంగా రైతుల పక్షాన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి రాగి రాముడు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు .రైతు సంక్షేమం పట్ల కేంద్ర ప్రభుత్వం చూపుతున్న చిత్తశుద్ధి, అంకితభావం అభినందనీయమని రాగి రాములు అన్నారు. "అన్నదాత సంక్షేమమే దేశ అభివృద్ధికి పునాది"అనే విషయం అందరికీ తెలియజేస్తామన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

**అక్కన్నపేట గ్రామ సర్పంచ్ బక్కయ్య యాదగిరి**



రామాయంపేట, జూన్ 20 (సిరి న్యూస్) ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామంలో ఉన్న జడ్పహెచఎస్ పాఠశాలలో ప్రత్యేక యోగా కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం నాడు ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా పాఠశాల మూసి ఉంటుందని, అందువల్ల ఒకరోజు ముందు శనివారం రోజు ఆ గ్రామ సర్పంచ్ బక్కయ్య గారి యాదగిరి విద్యార్థులతో కలిసి యోగ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బక్కయ్య గారి యాదగిరి విద్యార్థులతో కలిసి యోగా ఆసనాలు వేసి యోగా ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ యాదగిరి మాట్లాడుతూ, యోగా చేయడం వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందని తెలిపారు. నిత్యం యోగా సాధన చేయడం ద్వారా ఒత్తిడి తగ్గి, ఏకాగ్రత పెరిగి, ఆరోగ్యవంతమైన జీవనం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రతిరోజూ కొంత సమయం యోగాకు కేటాయించాలని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని యోగా సాధన చేశారు.



# నిబద్ధతకు నిదర్శనం..

## ప్రజాదరణే ఆయన బలం

- సామాన్య కార్యకర్త నుంచి సమర్థ నాయకుడిగా..
- హత్నూర బీజేపీ మండల అధ్యక్షుడు నాగప్రభు విజయ ప్రస్థానం
- రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ముఖ్య శిక్షక్‌గా ప్రస్థానం ప్రారంభం
- తెలంగాణ ఉద్యమంలో ఏబీవీపీ ప్రతినిధిగా క్రియాశీలక పాత్ర
- 2012 నుండి బీజేపీలో చురుకైన ప్రయాణం
- బీజేవైఎం మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన వైనం
- రఘునందన్ రావు ఆశీస్సులతో రెండోసారి మండల బాధ్యతలు
- ఎంపీ చొరవతో పలు గ్రామాలకు లక్షల్లో నిధులు మంజూరు
- దుబ్బాక మరియు మునుగోడు ఉప ఎన్నికల్లో అద్భుత ప్రతిభ
- సామాన్య కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజాదరణ
- హత్నూర మండల వ్యాప్తంగా పార్టీ బలోపేతానికి నిరంతర కృషి

**భారతీయ జనతా పార్టీలో కింది స్థాయి నుంచి అహర్నిశలు శ్రమిస్తూ, సామాన్య కార్యకర్త స్థాయి నుంచి మండల అధ్యక్షుడి స్థాయికి ఎదిగిన హత్నూర మండల బీజేపీ అధ్యక్షుడు నాగప్రభు రాజకీయ ప్రస్థానం యువతకు ఆదర్శంగా నిలుస్తోంది. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆరెస్సెస్) శాఖ ముఖ్య శిక్షక్‌గా తన సామాజిక జీవితాన్ని ప్రారంభించిన ఆయన, ఆ తర్వాత అఖిల భారత విద్యార్థి పరిషత్ లో జోనల్ ఇంచార్జిగా బాధ్యతలు నిర్వహించారు. 2009 నుండి 2012 వరకు సాగిన మలిదశ తెలంగాణ ఉద్యమంలో విద్యార్థి నాయకుడిగా ముందుండి పోరాడారు. ఉద్యమ అనంతరం 2012లో అధికారికంగా బీజేపీలో చేరి, 2014లో భారతీయ జనతా యువమోర్చా జిల్లా కార్యవర్గ సభ్యునిగా ఎన్నికై తన సేవలను విస్తృతం చేశారు.**

**హత్నూర, జూన్ 20 (సిరి న్యూస్):**

### మండల నాయకత్వ బాధ్యతలు..

ఏకగ్రీవ ఎన్నికపార్టీ కోసం నిరంతరం శ్రమించే ఒక చురుకైన సామాన్య కార్యకర్తగా గుర్తింపు తెచ్చుకున్న నాగప్రభును 2018లో హత్నూర మండల బీజేవైఎం అధ్యక్షునిగా పార్టీ వర్గాలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నాయి. అక్కడ ఆయన చూపిన ప్రతిభకు గాను, 2019 డిసెంబర్ లో మొదటిసారి హత్నూర మండల బీజేపీ అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం 2025 మే నెలలో నిర్వహించిన అంతర్గత అభిప్రాయ సేకరణలో మెజారిటీ నాయకుల మద్దతుతో పాటు, మెదక్ పార్లమెంట్ సభ్యుడు రఘునందన్ రావు ఆశీస్సులతో వరుసగా రెండవ సారి మండల అధ్యక్షుడిగా ఎన్నికై రికార్డు సృష్టించారు. క్షేత్రస్థాయిలో ప్రతి సామాన్య కార్యకర్తకు అందుబాటులో ఉంటూ, ప్రజల సమస్యలు తీర్చడం వల్ల మండలంలోని సీనియర్ నాయకులు, కార్యకర్తల సంపూర్ణ మద్దతు ఆయనకు లభిస్తోంది.

### ఉప ఎన్నికల్లో కీలక పాత్ర.. ఎంపీ ప్రశంసలు

మెదక్ ఎంపీ రఘునందన్ రావు వద్ద అత్యంత క్రమశిక్షణ కలిగిన, పార్టీ కోసం అహర్నిశలు కష్టపడే చురుకైన నాయకుడిగా నాగప్రభు ప్రత్యేక గుర్తింపు పొందారు. గతంలో జరిగిన దుబ్బాక ఉప ఎన్నికల్లో రఘునందన్ రావు విజయం కోసం చేగుంట మండలం బోనాల గ్రామంలో నెల రోజుల పాటు సమయం కేటాయించి పార్టీ బలోపేతానికి వ్యూహాత్మకంగా పనిచేశారు. అదేవిధంగా మునుగోడు ఉప ఎన్నికల సమయంలో సంస్థన్ నారాయణపూర్ మండలం జనగామ గ్రామ ఇంచార్జిగా బాధ్యతలు చేపట్టి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారికి అత్యధిక మెజారిటీ సాధించి పెట్టడంలో కీలక పాత్ర పోషించి అధిష్టానం దృష్టిని ఆకర్షించారు.

### ఎంపీరఘునందన్‌రావు చొరవతోనిధులమంజూరు.

హత్నూర మండల బీజేపీ అధ్యక్షుడు నాగప్రభు నిరంతర కృషి, మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు ప్రత్యేక చొరవతో మండలంలోని పలు గ్రామాలకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఏకంగా రూ.50 లక్షల నిధులు మంజూరు చేయించారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన, రోడ్ల అభివృద్ధి, మురుగునీటి కాలువల నిర్మాణం వంటి అత్యవసర పనుల కోసం ఈ భారీ నిధులను కేటాయించడం జరిగింది. గ్రామాల్లో నెలకొన్న స్థానిక సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకెళ్లి, నిధులు రాబట్టడంలో నాగప్రభు చూపిన పట్టుదలను, గ్రామ ప్రగతికి పెద్దపీట వేస్తూ నిధులు శాంక్షన్ చేసిన ఎంపీ రఘునందన్ రావు సేవలను కొనియాడుతూ సదరు గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, భజరంగ్ దళ్, బీజేపీ శ్రేణులు వారిద్దరికీ హృదయపూర్వక ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు.



### కార్యకర్తలకు కొండంత అండగా

మండలంలోని మారుమూల గ్రామాల ప్రజలకు, నిరుపేద సామాన్య కార్యకర్తలకు నాగప్రభు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజానేతగా గుర్తింపు తెచ్చుకున్నారు. స్థానిక గ్రామాల్లో ఏ చిన్న సమస్య వచ్చినా క్షేత్రస్థాయికి స్వయంగా వెళ్లి, అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తుంటారు. ఆపదలో ఉన్న ప్రతి కార్యకర్తకు కొండంత అండగా నిలబడే ఆయన తత్వం హత్నూర మండలవ్యాప్తంగా పార్టీలకు అతీతంగా అందరి ప్రశంసలు అందుకుంటోంది. అధికారం ఉన్నా లేకపోయినా నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పోరాడే తత్వమే ఆయన ప్రజాదరణను రోజురోజుకూ రెట్టింపు చేస్తోందని, రాబోయే రోజుల్లో ఆయన నాయకత్వంలో హత్నూర మండలంలో బీజేపీ మరింత తిరుగులేని శక్తిగా ఎదగడం ఖాయమని స్థానిక రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

### స్థానిక ఎన్నికల్లో సరికొత్త రికార్డు

నాగప్రభు హత్నూర మండల బీజేపీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత వచ్చిన తొలి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ తన సత్తా చాటింది. మండలంలో అధ్యక్షునిగా వచ్చిన తొలి స్థానిక ఎన్నికల్లో మొత్తం పదహారు సర్పంచ్ స్థానాలకు పోటీ చేయగా, అందులో రెండు సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకుంది. వీటితో పాటు మూడు ఉప సర్పంచ్ స్థానాలు, యాభైకి పైగా వార్డు సభ్యుల స్థానాల్లో విజయం సాధించి, హత్నూర మండల చరిత్రలోనే మొదటిసారి బీజేపీ సత్తా చాటింది. గ్రామీణ స్థాయిలో పార్టీని ఇంతటి బలీయమైన శక్తిగా మార్చడంలో నాగప్రభు చూపిన నాయకత్వ పటిమను పార్టీ శ్రేణులు కొనియాడుతున్నాయి.







# కార్మికులకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం

- రామచంద్రాపురం ఈఎస్ఐ ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి వివేక్ వెంకటస్వామి
- రోగులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా

**రామచంద్రాపురం, జూన్ 20, (సిరి న్యూస్):** ఈఎస్ఐ ఆసుపత్రుల్లో కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని రామచంద్రాపురం ఈఎస్ఐ ఆసుపత్రిని శనివారం ఆకస్మికంగా సందర్శించిన ఆయన, రోగులకు అందుతున్న వైద్య సేవలు, ఆసుపత్రి సౌకర్యాలను పరిశీలించి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆసుపత్రిలోని వివిధ వార్డులను సందర్శించిన మంత్రి, చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి, ఆసుపత్రిలో అందుతున్న సేవలపై ఆరా తీశారు. రోగులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆసుపత్రి అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఈఎస్ఐ ఆసుపత్రుల్లో ఆధునిక వైద్య సేవలను విస్తరించడంతో పాటు మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేసేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. రోగుల రద్దీ అధికంగా ఉన్న ఈఎస్ఐ ఆసుపత్రుల్లో అదనపు వైద్యులు, సిబ్బంది, వైద్య పరికరాలు, ఇతర సౌకర్యాలను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. రామచంద్రాపురం ఈఎస్ఐ ఆసుపత్రిలో రోగులకు మరిన్ని సదుపాయాలు, అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉద్యోగ విభాగం ప్రిన్సిపల్ సెక్రటరీ హరిచందన, పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాటా శ్రీనివాస్ గౌడ్, ఈఎస్ఐ ఆసుపత్రి అధికారులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కూరగాయల సాగుతో లాభాల బాట

- కూరగాయలే జీవనాధారం
- రాంరెడ్డిబావి నుంచి పట్టణాల బాట పట్టే తాజా కూరగాయలు
- వ్యవసాయంలో నవతరం అడుగులు
- కష్టానికి ప్రతిఫలంగా ఆశించిన దిగుబడి
- రాంరెడ్డిబావి కూరగాయలకు మార్కెట్‌లో ప్రత్యేక గుర్తింపు
- కాకర పంటతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న గుమ్మడి శ్రీకాంత్ రెడ్డి
- రాంరెడ్డిబావి కూరగాయలకు డిమాండ్
- డ్రిప్ సాగు, నూతన విత్తనాలతో అధిక దిగుబడుల సాధన

**(గుమ్మడిదల, సిరి న్యూస్):**

వ్యవసాయ రంగంలో యువత భాగస్వామ్యం రోజురోజుకూ పెరుగుతోంది. సంప్రదాయ పంటలకు భిన్నంగా కూరగాయల సాగుపై ప్రత్యేక దృష్టి సారిస్తూ పలువురు యువ రైతులు వ్యవసాయాన్ని లాభదాయక వృత్తిగా మలుచుకుంటున్నారు. ఆధునిక సాగు పద్ధతులు, నూతన విత్తనాలు, డ్రిప్ ఇరిగేషన్ వినియోగంతో తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధిస్తూ ఇతర రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. గుమ్మడిదల మండల పరిధిలోని రామ్ రెడ్డి బావి గ్రామానికి చెందిన యువ రైతు గుమ్మడి శ్రీకాంత్ రెడ్డి అలాంటి వారిలో ఒకరిగా గుర్తింపు పొందుతున్నారు.

### కూరగాయల సాగుకు కేంద్రంగా రామ్రెడ్డి బావి

గుమ్మడిదల మండలంలో రామ్ రెడ్డి బావి గ్రామం పేరు చెప్పగానే కూరగాయల సాగు గుర్తుకు వస్తుంది. ఈ గ్రామంలో దాదాపు ప్రతి రైతు ఏదో ఒక రకమైన కూరగాయ పంటను సాగు చేస్తుంటారు. వంకాయ, బెండకాయ, టమాటా, దోసకాయ, బీరకాయ, సొరకాయ, కాకర, మిర్చి, పాలకూర, తోటకూర, గంగ వైర్ కూర వంటి అనేక రకాల కూరగాయలు ఇక్కడ విస్తారంగా పండుతుంటాయి. సారవంతమైన భూములు, సాగునీటి సౌకర్యం, రైతుల అనుభవం కారణంగా ఈ ప్రాంతం కూరగాయల ఉత్పత్తిలో ప్రత్యేక గుర్తింపు పొందింది. ప్రతిరోజూ ఉదయం నుంచి సాయంత్రం వరకు రైతులు పొలాల్లోనే గడుపుతూ పంటల సంరక్షణలో నిమగ్నమవుతుంటారు. మొక్కలు నాటడం, కలుపు నివారణ, ఎరువుల వినియోగం, పురుగుమందుల పిచికారీ, నీటి నిర్వహణ వంటి పనులను సమయానుకూలంగా చేపడుతూ నాణ్యమైన దిగుబడులు సాధిస్తున్నారు.

### పట్టణ మార్కెట్లకు తరలింపు

రామ్ రెడ్డి బావిలో పండిన కూరగాయలు స్థానిక అవసరాలకే కాకుండా సమీప పట్టణాలు, గ్రామీణ సంతలకు పెద్దఎత్తున తరలిస్తుంటారు. ప్రతి రోజు ఉదయం వాహనాల ద్వారా వివిధ మార్కెట్లకు కూరగాయలను పంపిణీ చేస్తున్నారు. ఈ గ్రామంలో పంటలు బాగా పండిన సమయంలో చుట్టుపక్కల ప్రాంతాల్లో కూరగాయల కొరత తీరడంతో పాటు ధరలు కూడా స్థిరంగా ఉండేందుకు సహకరిస్తున్నాయి. దీంతో గ్రామ రైతులు మాత్రమే కాకుండా వినియోగదారులు కూడా లాభపడుతున్నారు.

### కాకర సాగులో ప్రత్యేకత

కాకర సాగులో ప్రత్యేకత చాటుతున్న గుమ్మడి శ్రీకాంత్ రెడ్డి గ్రామానికి చెందిన యువ రైతు తన వ్యవసాయ భూమిలో కాకర పంటను సాగు చేస్తూ ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు. వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలను పాటిస్తూ ఆధునిక పద్ధతుల్లో సాగు చేస్తున్నారు. డ్రిప్ ఇరిగేషన్ ద్వారా నీటిని పొదుపుగా వినియోగిస్తూ మొక్కలకు



అవసరమైన పోషకాలను అందిస్తున్నారు. విత్తనం నాటిన రోజు నుంచి పంట కోత వరకు ప్రతి దశలో జాగ్రత్తలు తీసుకుంటూ పంటను సంరక్షిస్తున్నారు. పొలంలో తీగలను ఏర్పాటు చేయడం, మొక్కల పెరుగుదలను పర్యవేక్షించడం, పురుగులు, తెగుళ్ల నివారణకు తగిన చర్యలు చేపట్టడం వంటి పనుల్లో నిత్యం బిజీగా ఉంటున్నారు. మంచి నిర్వహణ వల్ల పంట ఆరోగ్యంగా పెరిగి ఆశాజనక దిగుబడులు అందిస్తోందని రైతులు చెబుతున్నారు.

### వాతావరణమే విజయానికి కీలకం

కూరగాయల సాగులో శ్రమతో పాటు ప్రకృతి సహకారం కూడా అవసరమని శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. సకాలంలో వర్షాలు కురవడం, అనుకూల వాతావరణ పరిస్థితులు ఉండడం వల్లే ఆశించిన స్థాయిలో దిగుబడులు వస్తాయని తెలిపారు. వర్షాభావం, అధిక ఉష్ణోగ్రతలు, అకస్మాత్తుగా వచ్చే తెగుళ్లు రైతులకు సవాళ్లుగా మారుతున్నాయని చెప్పారు. పంటలపై పెట్టిన పెట్టుబడి తిరిగి రావాలంటే సరైన వాతావరణంతో పాటు మార్కెట్లో గిట్టుబాటు ధరలు కూడా లభించాలని అభిప్రాయపడ్డారు.

### యువతకు స్ఫూర్తిగా వ్యవసాయం

ఉద్యోగాల కోసం పట్టణాలకు వెళ్లే బదులు వ్యవసాయాన్ని ఆధునిక సాంకేతికతతో అనుసంధానం చేస్తే మంచి ఆదాయం పొందవచ్చని యువ రైతులు నిరూపిస్తున్నారు. రామ్ రెడ్డి బావి రైతులు, యువకులు కూరగాయల సాగులో చూపుతున్న ఆసక్తి గ్రామీణ యువతకు స్ఫూర్తిదాయకంగా మారింది. కష్టపడి పనిచేస్తే వ్యవసాయ రంగంలో కూడా విజయవంతమైన భవిష్యత్తును నిర్మించుకోవచ్చని వారు చాటిచెబుతున్నారు.

